# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

ఆదివారం 19 నవంబర్ 2023 పేజీలు : 6




## వీరులారా... విజయీభవ

### నేడే వన్డే ప్రపంచకప్ ఫైనల్

- అహ్మదాబాద్ లో ఆస్ట్రేలియాతో భారత్
- మధ్యాహ్నం 2 గంటల నుంచి
- రోహిత్ శర్మ కెప్టెన్సీ, కోహ్లితో పాటు ఇతర బ్యాట్స్మెన్ల దూకుడు
- షమీ భీకర ఫామ్ టీమ్కు కలసి వచ్చే మరో అంశం
- హార్దిక్ పాండ్యా గైర్హాజరీతో సమస్యకు అవకాశం
- నూతనోత్తేజంతో
- ఉరకలేస్తున్న ఆస్ట్రేలియా నుంచి పొంచి ఉన్న ప్రమాదం
- ఆస్ట్రేలియాబౌలర్లతో అప్రమత్తంగా ఉండాలంటున్న నిపుణులు

6









# మేఘమా.. వర్షించవా!

## వరుణుడి కోసం రైతులు వెయ్యి కళ్లతో ఎదురుచూపులు

- కనికరించని వరుణుడు
- చినుకు లేక.. రైతన్న చింత
- రుతుపవనాలు కనిపిస్తున్నా వర్షం జాడలేదు
- వెంటాడుతున్న.. తీవ్ర వర్షాభావం

చినుకు జాడ కోసం అన్నదాత కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. వర్షం కురిస్తే తప్ప ఖరీఫ్ సాగు ముందుకు సాగే పరిస్థితి లేకుండాపోయింది. దీంతో చినుకు పడేదెప్పుడు.. విత్తు నాటేదెప్పుడు అంటూ ఓజిలి మండలం రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

ఓజిలి ప్రతినిధి(ప్రశ్న న్యూస్)

అప్పులు ఊబిలో... రైతన్నలు

ప్రతి ఏటా... కుంగిపోతున్న అన్నదాతలు

వివరాలు 2 లో



# ఫాస్ట్ ఫుడ్‌తో.. ఫాస్ట్‌గా రోగాలు!

తిన్నారంటే అంతే... సంగతులు సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు

- గూడూరులో పుట్టగొడుగుల్లా ఫాస్ట్‌ఫుడ్ హబ్స్
- కల్తీ ఆహారం "కల్తీ" మయం..
- అనధికారికంగా వెలుస్తున్నా.. పట్టించుకోని ఫుడ్ డిపార్ట్‌మెంట్





3

ప్రజాప్రశ్న
ఆదివారం 19 నవంబర్ 2023

# ఎమ్మెల్యేగా నాన్నకు ఒక్క అవకాశం ఇవ్వండి



- తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గ్రామస్థాయి నుండి అభివృద్ధి...
- మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమంలో పులివర్తి వినీల్

**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రెండు సార్లు ప్రస్తుత వైసిపి ఎమ్మెల్యేకి అవకాశం ఇచ్చారు. నాన్నకు ఒక్క అవకాశం ఇవ్వండి. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుంది. చంద్రగిరిలో నాన్నను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తారు. ప్రతిభ కలిగిన, ప్రజలకు సహకరించే, ప్రభుత్వ అధికారులను చంద్రగిరి నియోజకవర్గంలో ఎంతోమంది సమర్ధవంతమైన అధికారులు పనిచేయుటకు సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం నాయకులు సమర్ధవంతమైన అధికారులను పక్కనపెట్టి రాజకీయ నాయకులకు వత్తాసు పలికే అధికారులు ఉండడం చేత చంద్రగిరి నియోజకవర్గంలో న్యాయం కరువైందని ప్రజల ఆరోపణలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినీల్ స్పష్టం చేశారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమంలో భాగంగా "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ" కరపత్రాలను పంచుతూ మామండూ రు హరిజనవాడలో పులివర్తి వినీల్ పర్యటిస్తూ... ఇంటింటి ప్రచారం చేపట్టారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి వినీల్ కి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ సమస్యలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రగిరి నియోజక వర్గంలో ప్రతి పంచాయితీ, గ్రామాలలో సమస్యలు తీరుతాయని పులివర్తి వినీల్ అన్నారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమంలో వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు నోట్ చేసుకోవడం జరుగుతుందని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వినీల్ తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధి నాన్న బాధ్యత... పులివర్తి వినీల్

చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మా నాన్న నాకు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైసిపి నాయకులు ఓటర్లను భయభ్రాంతులను గురిచేసి, అధికారులతో, పోలీస్ వ్యవస్థలతో ప్రజలను భయపెట్టి నిస్సహాయాలను చేసి ఉచితంగా ఇచ్చే తాయిలాలను అభివృద్ధిగా చిత్రీకరించి స్వేచ్ఛగా బతికే హక్కును కూడా కోల్పోయి నిస్సహాయ స్థితిలో చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు వున్నారు. ఎన్నో అవమానాలను భరిస్తూ ఒక్కరి రాజకీయ స్వలాభం కోసం, తన కుటుంబ ఉన్నతి కోసం ఎమ్మెల్యే ప్రజలను బలి చేస్తున్నారని చెప్పేవారు. ప్రజలు వీటిని గమనించి ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రంలోనే చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని నాన్న నాతో చెప్పడం జరిగింది అని పులివర్తి వినీల్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్ 1న జువ్వలపాళెంలో అయ్యప్ప స్వామి 36వ పడిపూజోత్సవం



**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట మండలంలోని జువ్వలపాలెంలో డిసెంబర్ 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు శ్రీ భగవాన్ అయ్యప్ప స్వామి 36వ పడిపూజోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప స్వామి సేవా ట్రస్టు మరియు కమిటీ నిర్వాహకులు కొప్పాల సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి 36 గంటల పాటు అయ్యప్ప స్వామి అఖండ భజన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 3వ తేదీన గణపతి హోమం,దాంపత్య సౌభాగ్యవ్రతం,శ్రీ అయ్యప్ప స్వామి కర్పూర జ్యోతి, పడిపూజ,భజనలు నిర్వహించిన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో అయ్యప్ప స్వామి నగర ఉత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ అయ్యప్ప స్వామి పడిపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరనిఆయన కోరారు.

## సీఎం సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**సూళ్లూరుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూళ్లూరుపేట పర్యటన సందర్భంగా ఏర్పాటుచేస్తున్న సభాస్థలిని శనివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరిశీలించారు. ఈనెల 21వ తేదీన మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా పులికాట్ ముఖద్వారా పూడిక తీత పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే 35 కోట్ల రూపాయలతో శ్రీ చంగాలమ్మ ఆలయం వద్ద కాళంగి నది బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా జరుగునున్న బహిరంగ సభ, హెలిపాడ్ ఏర్పాట్లను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరిశీలించారు.ఆయన వెంట నాయుడుపేట ఏఎంసీ మాజీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు.

# పులికాట్ ముఖద్వారం పూడికతీతతో 50వేల మత్స్య కారుల కుటుంబాలకు జీవనోపాధి




- రాష్ట్ర శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి
- వాకాడు తీర ప్రాంతం అభివృద్ధి చేసిన ఘనత దివంగత నేత మాజీ మంత్రి బల్లి దుర్గాప్రసాద్ రావు దే
- మన పాళెం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేసిన ఘనత మాజీ మంత్రి బల్లి దుర్గాప్రసాద్ రావు దే..
- సీఎం జగన్ ఈనెల 21వ తేదీన సూళ్లూరుపేటకు రాక
- పర్యావరణ, అటవీశాఖ అనుమతులు కుడా మంజూరు
- ఇటీవల కొండూరు పాళెం, పూడి రాయి దొరువు లో పర్యటన చేసిన ఎమ్మెల్సి, ఎంపీ, ఎమ్మెల్యే
- జగనన్న మాట చెప్పాడంటే..చేస్తాడంతే :ఎమ్మెల్సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి
- వైసీపీ ప్రభుత్వం లోనే మత్సకారులు సంక్షేమం :ఎమ్మెల్సి

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సీఎం జగన్ ఈనెల 21వ తేదీన సూళ్లూరుపేటకు రానున్న నేపథ్యంలో శనివారం గూడూరు పట్టణం సోసైటీ కాలనీ లోనీ ఎమ్మెల్యే స్వగృహం లో రాష్ట్ర శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి మాట్లాడుతూ ఈ నెల 21ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పులికాట్ పూడికతీత పనులకు, సూళ్లూరుపేట కాళంగి నదిపై రూ.35 కోట్లతో నిర్మించే వంతెన నిర్మాణ పనులకు సీఎం జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయన్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో (రూ.129కోట్లు) పులికాట్ పూడికతీత పనులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి అన్నిరకాల పర్యావరణ, అటవీశాఖ అనుమతులు ఇప్పటికే మంజూరు అయ్యినట్లు తెలిపారు.గూడూరు నియోజకవర్గంలోనీ 4మండలాల్లో తీరా ప్రాంతాలు ఉన్నాయి అనీ అందులో వాకాడు మండలంలోనీ దుగ్గరాజపట్నం లోని కొండూరు పాళెం, పూడి రాయి దొరువు గ్రామాల్లో ముఖాద్వారాలు పూడి పోయి ఉన్నాయి అనీ తెలిపారు.ఇటీవల నేను, ఎంపి గురుమూర్తి, ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు లు కలిసి కొండూరు పాళెం, పూడి రాయి దొరువు గ్రామాల్లో పర్యటించినప్పుడు ఆ ప్రాంతాల్లోనీ మత్స్య కారులు ముఖద్వారం (లాక్స్ ) తీయించాలని అర్జీలు ఇవ్వడం జరిగింది అనీ తెలిపారు.గతం లో మా తండ్రి దివంగత మహానేత బల్లి దుర్గాప్రసాద్ రావు ఎమ్మెల్యే గా, మంత్రి గా, ఎంపీ గా ఉన్నప్పుడు వాకాడు మండలం లోని వాకాడు మండలం మన పాళెం హై లెవల్ బ్రిడ్జి ఓపెన్ చేసినప్పుడు అక్కడ ప్రజలు ముఖద్వారం పూడిక పనులు చేపట్టాలని కోరడం తో మా తండ్రి ఆనాటి ముఖ్యమంత్రి దృష్టికి ముఖాద్వారం సమస్యలు తీసుకెళ్ళితే పట్టించుకోలేదు అనీ చెప్పారు. అదేవిదంగా ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు తిరుపతి ఎంపీ గా ఉన్నప్పుడు అదే ముఖ్యమంత్రి దృష్టికి ముఖాద్వారం సమస్యలు తీసుకెళ్ళితే పట్టించుకోలేదు అనీ తెలిపారు.2019లో మా ప్రియతమ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పులికాట్ సరస్సు ముఖం ద్వారం పనులు చెప్పడతాను హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం 129 కోట్ల రూపాయలు తో ముఖాద్వారం పనులు కు శంకుస్థాపన చేపడుతున్నట్లు తెలిపారు. దింతో 50వేల మత్స కారులకు జవానోపాధి దొరుకుతుంది అనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు,పట్టణ వైసీపీ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, వైసీపీ నేతలు యర్రటపల్లి మధుసూదన్ రెడ్డి, మీరా రెడ్డి, నర్రా మాల రమణయ్య, శ్రీరాం గురుస్వామి, సతీష్ రెడ్డి, వైసీపీ నాయుకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న ఆదివారం 19 నవంబర్ 2023

# మేఘమా... వర్షించవే!



**ఓజిలి ప్రతినిధి(ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలం లో వరుణుడి జాడ కనిపించడం లేదు. రుతుపవనాల రాకతో మేఘామృతం అవుతున్నా వర్షం చుక్కలు మాయమవుతున్నాయి. ఖరీఫ్ ప్రారంభమై నెలన్నర కావస్తున్నా ఇంత వరకు కొన్ని వందల ఎకరాల్లో విత్తనంకు నోచుకోలేదు. వర్షం కోసం రైతులు చేయని పూజలు లేవు, మొక్కని దేవుళ్ల లేరు. వరుణుడి కోసం రైతులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు.అయినప్పటికీ వాన జాడ మచ్చుకైనా కనిపించడం లేదు. దీంతో రైతన్న పరిస్థితి రోజు రోజుకు దీన స్థితికి చేరుకుంటోంది. ఒక వైపు ఇతర రాష్ట్రాల్లో వరదల భీభత్సం సృష్టిస్తుండగా, ఇక్కడేమో కరువు చాయలు అలుముకుంటున్నాయి. ఇప్పటికే విత్తులు వేసుకున్న రైతులు సరైన వర్షాలు రాక పోవడంతో విత్తులు భూమిలోనే పాడై పోవడంతో లక్షలాది రూపాయలు నష్టపోయారు. అన్నదాతకు చినుకు చింత పట్టుకుంది. వ్యవసాయ సీజన్ మొదలు నుంచీ కష్టాలు ఎదురవుతున్నాయి. ఈనెలలో పచ్చని పైర్లతో కళకళలాడాల్సిన భూములు బీడు భూములుగా కన్పిస్తున్నాయి. పొలం వద్దకు వెళ్తున్న రైతులు వాన కోసం ఆకాశంవైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. సాగు మాట ఎలాఉన్నా రైతు మాత్రం ఏటేటికి కుంగి పోతున్నాడు. ప్రతి ఏడాది సాగు ఖర్చులతోపాటు కూలి ధరలు కూడా పెరిగిపోతున్నాయి. అప్పు చేసి సాగు చేసినా పంటలు పండక అప్పుల ఊబిలో కూరుకు పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుంభవృష్టిగా కురవాల్సిన వర్షాలు ఆకాశంలో మబ్బులతో ఊరిస్తున్నాయి. అక్కడక్కడా చిరుజల్లులు తప్ప పదునైన వానలు నమోదు కాలేదని రైతులు చెప్తున్నారు. ఈ ఏడాదీ పంటలు నష్టపోయినట్లేనని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదును దాటిపోతున్నా వాన జాడ లేదని, సరైన వర్షం కురిసి అదును కుదిరి పంట దిగుబడి వస్తుందని ఎదురు చూపులతోనే సగం కాలం గడిచిపోయిందన్నారు.



## బిరుదాల జనార్ధన్ రెడ్డి కి నివాళులు అర్పించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి రూరల్ మండలం పద్మావతిపురం పంచాయతి చెందిన బిరుదాల జనార్ధన్ రెడ్డి మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న టీడీపీ చిత్తూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులలో కలసి బిరుదాల జనార్ధన్ రెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతరం కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఫాస్ట్ ఫుడ్‌తో ఫాస్ట్‌గా రోగాలు







**గూడూరు లో అనధికారికంగా వెలిసిన హొటల్లు, రెస్టారెంట్లు ,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు బిర్యాని సెంటర్లు, రోడ్ సైడ్ బండ్లు, క్యాంటీన్లు. ఓవైపు గూడూరు మెడికల్ హబ్ గా మారితే ఇటు చూస్తే భారీ రెస్టారెంట్లు, చిన్నచిన్న హొటల్లు అలాగే కనబడుతున్నాయి. మెడికల్, చిన్న చిన్న హొటల్లు, రెస్టారెంట్లకి హబ్ గా మారిన గూడూరు అని ప్రజలు చెప్పకనే చెప్తున్నారు. వివరాల్లోకివెళితే నోరూరించే రుచికరమైన ఆహారం తిందామని హొటల్ కి వెళ్తే ఆసుపత్రి పాలు అవ్వాల్సిందేనా..? రోడ్డు పక్కన ఉండే తినుబండారాలతో మొదలుకొని పెద్ద రెస్టారెంట్లు, చిన్న చిన్న హొటళ్లలో వరకు ఇదే తంతు కొనసాగుతుంది.రాత్రి సమయం మించి తయారు చేసిన ఆహార పదార్థాలను మరుసటి రోజుకు నిలువ ఉంచిన మాంసం చికెన్, మటన్ నాసిరకం కల్తీ రసాయనాలతో ఆహార పదార్థాలను కలర్ ఫుల్ గా తయారు చేయడంతో నాణ్యతకు పాతరేస్తున్నారు. ఘుమఘుమలాడే తిను బండారాలు, బిర్యానీ, కొత్త కొత్త వెరైటీలు వినియోగదారుల ఆరోగ్యాన్ని హానికరం కలిగిస్తున్నాయి. చిరు వ్యాపారులకు మొదలుకొని చిన్నచిన్న హొటల్లు, పెద్ద రెస్టారెంట్లలలో శుభ్రతను గాలికి వదిలేసి అక్రమ సంపాదనని ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. పలు హొటలలోని వంట గదిలో పారిశుద్ధ్యన్ని పట్టించుకునే నాధుడు లేకపోయాడు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, సానిటరీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో అంతా కల్తీగా మారిన మారుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు.మాంసపు ఆహార పదార్థాలు గూడూరు కేంద్రంలో నాన్వెజ్ హొటళ్లలో కుళ్లిన మాంసం బిర్యాని విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. రాత్రి పది, పదకొండు గంటలవరకు మటన్, చికెన్ ఆహార పదార్థాలు, బిర్యాని మిగిలిన వాటిని ఫ్రిజ్లో భద్రపర్చి తెల్లవారు దానినే మాంసం, చికెన్ బిర్యాని విక్రయాలకు ఉంచుతున్నారు అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాన్వెజ్ హొటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ సానిటైజ్ అధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. దీంతో నాన్ వెజ్ హొటళ్లలో ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది**

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణం లో రకరకాల పేరిట బిర్యాని, చికెన్, మటన్ హొటళ్లు కాకుండా గూడూరు రైల్వే స్టేషన్ నుంచి, ఆర్టీసీ వరకు, రైల్వే స్టేషన్ నుంచి కోర్టు సెంటర్ వరకు వరకు రెస్టారెంట్లు, హొటల్లు, మెస్ లు , టిఫిన్ సెంటర్లు, బిర్యానీ సెంటర్లు, డాబాలు,ఫుడ్ కోర్టులు జోరుగా వెలుస్తున్నాయి. కల్తీ నూనె, కల్తీ మాంసం, కల్తీ ఆహార పదార్థాలతో రకరకాల పేరిట మటన్, చికెన్ బిర్యాని నాన్వెజ్ హొటళ్లలో ఉంచుతున్నారు. గూడూరు లో పలు నాన్వెజ్ హొటళ్లతో పాటు పలు రెస్టారెంట్లలో ఈ తతంగం కొనసాగుతున్నప్పటికీ ఏనాడు అధికారులు ఈ నాన్ వెజ్ హొటల్లో తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ అధికారులు కాని, ఫుట్ సేఫ్టీ అధికారులుగాని తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. ఎమర్జెన్సీ సేవలు మాదిరిగానే హొటళ్లలో ఫోన్ ద్వారా ఆన్లైన్ ద్వారా బిర్యాని, మటన్, చికెన్ పార్సిల్లు ఇంటికే చేరవేస్తున్నారు. ఒక్కొక హొటళ్లలో అర్ధరాత్రి 12గంటలు దాటినా కూడా హొటళ్లలో బిర్యాని అమ్ముతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 గంటల వరకు నాన్వెజ్ హొటళ్లు తెరిచి ఉండాలని నిబంధనలున్నప్పటికి నిబంధనలు తుంగలో తొక్కి హొటళ్లను 12 గంటల వరకు తెరిచి ఉంచుతున్నారు. ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్ పెక్టర్ అధికారులు, మున్సిపల్ సానిటైజ్ అధికారులు చొరవ తీసుకుని ఉదయం 6 గంటలకు నాన్వెజ్ హొటళ్లల తనిఖీలు చేస్తే ఫ్రిజ్లో భద్రంగా ఉన్న మటన్, చికెన్ బిర్యానీ, ఆహారపదార్థాలు లభ్యమవుతాయని, ఉదయం వేళల్లో తనిఖీ చేయాలని, ప్రజలకు నాణ్యమైన చికెన్, మటన్ బిర్యానీలు అందుబాటులో ఉంచేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న హొటళ్ళు...

గూడూరు లో గూడూరు రైల్వే స్టేషన్ నుంచి, ఆర్టీసీ వరకు, రైల్వే స్టేషన్ నుంచి కోర్టు సెంటర్ వరకు వరకు రెస్టారెంట్లు, హొటల్లు, మెస్ లు , టిఫిన్ సెంటర్లు, బిర్యానీ సెంటర్లు, డాబాలు,ఫుడ్ కోర్టులు జోరుగా వెలుస్తున్నాయి. బస్ స్టాండ్ వరకు చిన్న తరహాలో మొదలుకొని పెద్ద తరహా కు మారనున్న పరిస్థితికి కారణం అవుతుంది. చిన్న స్థాయి టిఫిన్ సెంటర్ నుండి మొదలుకొని మిని క్యాంటీన్ కి దరిసితుంది. గూడూరు లో పలు వ్యాపార సంస్థల యాజమానులు ధనార్జనే ధ్యేయంగా భావిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. హొటళ్లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో విచ్చలవిడిగా నాణ్యతలేని ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారు. కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బేకరీలు, ఫాస్ట్‌పు%ా

# వరల్డ్ కప్ లో భారత్ గెలుపు కోసం పూజలు

**వాకాడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మండల పరిధిలోని తూపిలి పాలెం గ్రామంలో శనివారం మధ్యాహ్నం రేపు అనగా, ఆదివారం జరగబోవు వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో భారతదేశం జట్టు గెలవాలని ఆమ్ ఆద్మీ నాయకుడు, క్రికెట్ ప్రేమికుడు, క్రికెట్ కెప్టెన్ అప్పం గారి జైపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆదివారం భారత్, ఆస్ట్రేలియా జుట్టు నడుమ ఐసిసి ఫైనల్ మ్యాచ్ జరగబోతున్న విషయం అందరికీ తెలిసిందే, ఈ నేపథ్యంలో అప్పం గారి జైపాల్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం లో వైస్ ఎంపీపీ వాటం గారి వెంకటరమణయ్య, కొండూరు, చిన్న, వెంకటేశ్వర్లు,నడుపు కాపు జయరామయ్య, క్రికెట్ ప్లేయర్స్ విజయ్ ,బ్రహ్మయ్య ,గణేష్ ,నాగ ,కొండ ఏడుకొండలు, వెంకటరమణ, కమల్ హాసన్ పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న ఆదివారం 19 నవంబర్ 2023

# రోడ్లపై , గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ ప్లాస్టిక్ వేస్ట్, బాటిల్స్ కనపడరాదు.





**రోడ్లపై , గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ ప్లాస్టిక్ వేస్ట్, బాటిల్స్ కనపడరాదు.**

**ఇపీఆర్ అమలును పూర్తి స్థాయిలో కాలుష్య నియంత్రణ మండలి చేపట్టాలి.**

**బయోమెడికల్ వేస్ట్ సేకరణలో క్యూఆర్ కోడ్ విధానం వందశాతం అమలు కావలి.**

**పట్టణాల్లో ఎయిర్ పోల్యుషన్ హాట్ స్పాట్ల వద్ద పచ్చదనం వుండాలి : సమీర్ శర్మ**

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ప్లాస్టిక్ ఉత్పత్తి పరిశ్రమలు తమ వస్తువులను వినియోగాదరులు వాడకం అనంతరం రీసైకిల్ కోసం తిరిగి సేకరణ బాధ్యత తీసుకోవాలని రోడ్లపై , గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ ప్లాస్టిక్ వెస్ట్, బాటిల్స్ కనపడరాదని గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి చీఫ్ ఎక్జిక్యూటివ్ మరియు చైర్మన్ రాష్ట్ర కాలుష్యనియంత్రణ మండలి సమీర్ శర్మ అన్నారు. శనివారం మధ్యాహ్నం స్థానిక శ్రీ పద్మావతి అతిధి గృహంలో చైర్మన్ పిసిబి , జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి జిల్లా కాలుష్యనియంత్రణ మండలి సమావేశంలో పాల్గొని పలు ఆదేశాలు జారీ చేసారు.రాష్ట్ర కాలుష్యనియంత్రణ మండలి చైర్మన్ మాట్లాడుతూ రహదారుల్లో, రహదారుల ప్రక్కన ప్లాస్టిక్ సంబందిత బ్యాగ్ లు, వస్తువులు, ప్రధానంగా బాటిల్స్ కనబడరాదని నిర్లక్ష్యం వహిస్తే భారీ అపరాద రుసుములు సంబంధిత పరిశ్రమలే చెల్లించాలని, మునిసిపల్ , పంచాయితీ అధికారులు దృష్టిపెట్టాలని అన్నారు. పరిశ్రమలు తమ ఉత్పత్తులను వినియోగం అనతరం రీ సైకిల్ విధానానికి సేకరించాల్సిన పూర్తి భాద్యత వుందని,అమలు చేయాలని చట్టం చెబుతున్నదని, లేదంటే అపరాధ రుసుములు చెల్లించాల్సి వస్తుందని అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు 165, ప్రవేట్ ఆసుపత్రులు 834, పశువైద్యశాలలు 36 మొత్తం 1035 కు పైగా వున్నాయని అన్నారు. బయోమెడికల్ వేస్ట్ రూల్స్ - 2016 తప్పనిసరి అమలు కావాలని, జిల్లాలో అనుమతి పొందిన బయో వెస్ట్ రీ సైకిల్ కంపెనీ దారులు తప్పనిసరి సేకరణ సమయంలో క్యూఆర్ కోడ్ , బ్లూటూత్ విధానంతోనే ఎంత బరువు వాడిన బయోవేస్ట్ తీసుకేలుతున్నది యాప్ నందు రోజువారి నమోదు జరగాలని సూచించారు. తిరుపతి నగరపాలక వేస్ట్ మేనేజ్ మెంట్ సిస్టం బాగుందని ,ప్రెసిడెన్సియల్ అవార్డు అందుకోవడం అభినదనీయం అని, పోల్యుషన్ హాట్ స్పాట్లలో , ఈ మధ్య ఏర్పాటు చేసిన ఫ్రీ లెఫ్ట్ ల వద్ద ఎఇకమ్ సంస్థ ప్రతిపాదనలు తీసుకుని పచ్చదనం పెంచాలని అన్నారు. అమెజాన్ , ఫ్లిప్ కార్ట్, స్విగ్గీ , జమాటో వంటి సంస్థలు సరఫరా చేసే ప్లాస్టిక్ వస్తువులు , పాల పంపిణీదారులు వారు సరఫారా చేసే పాల ప్యాకేట్స్ వెస్ట్ సంబంధిత వారే సేకరణ చేపట్టడానికి చర్యలు చేపట్టి అమలు చేయాలని %జూ=% అన్నది చట్టం చెబుతున్నదని అన్నారు. ప్రధానంగా సానిటరీ ఇన్స్ పెక్టర్ ఎ ఎ బ్రాండ్ ప్లాస్టిక్ , బాటిల్స్ వంటివి ఉంటాయో తెలుస్తుందని ప్రణాళికాబద్దంగా సూచనలు ఇవ్వడం, సేకరణ పై దృష్టి పెట్టాలని అన్నారు. మల్టీ నేషన్ కంపినీలు కోక్ , థమ్సప్ వంటి వినియోగం వివరాలు , రీ సైకిలింగ్ కు సేకరించిన వివరాలు వుండాలని , రీ సైక్లింగ్ స్థానిక సంస్థలకు ఇవ్వగలిగితే త్వరగా ప్రాసెస్ తెలుస్తుందని అన్నారు. వాహానాలకు సంబందిచి బై బ్యాక్ విధానంతో బ్యాటరీలు సేకరణ , ఇ - వేస్ట్ ఎలక్ట్రానిక్ సంస్థల వస్తువులు విడిభాగాలు మార్చే లెక్కలు, వాటి సేకరణ, రీ సైక్లింగ్ వివరాలు వుండాలని సూచించారు. స్పందన లో కాలుష్యం పై అందిన అర్జీలు సకాలంలో పరిష్కారం కావాలని అన్నారు. ఇక శబ్ద కాలుష్యం , వాహన కాలుష్యం విషయంలో పోలిస్ , పిసిబి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి వాహనదారులకు జరిమానాలు విధించాలని సూచించారు. తిరుపతి నగరపాలక సంస్థలో అమలవుతున్న వేస్ట్ మేమేజ్ మెంట్ విధానంపై నగరపాలక డి సి చంద్రమౌలీశ్వర రెడ్డి వివరించారు. ఈ సమీక్షలో పిసిబి కర్నూల్ జాయింట్ కమిషనర్ రమేష్ , పిసిబి ఈ ఈ నరేంద్ర , ప్రధాన ఆసుపత్రుల ప్రతినిధులు, ప్లాస్టిక్ ఉత్పత్తి దారులు, ప్లాసిట్ తో ముడిపడివున్న డ్రింక్స్ సంస్థల, అనుమతి పొందివున్న రీ సైకిల్ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్



**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లాకు విచ్చేసిన ఏపి సి ఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా నేటి శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఏపీ సిఆర్ మీడియా అకాడెమీ చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ తాను వివిధ జిల్లాలలో పర్యటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను పథకాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశానని, ఈ రాష్ట్రానికి వై ఏపీ నీడ్స్ జగన్ అనే అంశాన్ని, ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తెలపడం జరుగుతోందని, గతంలో ఏ గవర్నమెంట్ కూడా చెప్పిన అన్ని హామీలు అమలు చేయలేదని, కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తాను ఇచ్చిన హామీలలో 99% అమలు చేసి పేదల పట్ల తనకున్న అంకిత భావాన్ని చాటుకున్నారని తెలిపారు. ఎలాంటి అవకతవకలు అవినీతి లేకుండా రూ. 2.50 లక్షల కోట్లను పేద ప్రజలకు, అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం ఒక గొప్ప విషయమని, 31 లక్షల ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడం, బలహీన వర్గాలకు 50% అవకాశం కల్పించడం,ఎన్నో పాలనా సంస్కరణలు తీసుకువచ్చి వాలంటీర్ వ్యవస్థ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో, కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా అనేక విప్లవాత్మకమైన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని కొనియాడారు ఇన్ని గొప్ప పనులు చేస్తున్న మన ముఖ్యమంత్రి లాంటి మంచి వారిని నా 46 సం.లలో ఎవ్వరినీ చూడలేదని కొనియాడారు. అనంతరం వారు శ్రీకాళహస్తి బయల్దేరి వెళ్లి జ్ఞాన ప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని కడప జిల్లా పర్యటనకు బయల్దేరి వెళ్లారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, సుధా రెడ్డి

**చంద్రగిరి ప్రతినిధి(ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి మండలం చంద్రగిరి పట్టణానికి చెందిన వెంకటేశ్వర్లు కుమార్తె లహరి రెడ్డి వివాహానికి హాజరైన చిత్తూర్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి. అనంతరం నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించండం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నవంబరు 20 నుండి కార్తీక దీపోత్సవాలు

**టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి**



**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ధర్మప్రచారంలో భాగంగా నవంబరు 20న తిరుపతి, 27న కర్నూలు, డిసెంబరు 4న వైజాగ్‌లో కార్తీక దీపోత్స వాలు నిర్వహిస్తామని, ఇందుకోసం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈవో కార్తీక దీపోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ మూడు ప్రాంతాల్లో కార్తీక దీపోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఇందుకోసం ఆయా జిల్లా యంత్రాంగం, పోలీసు యంత్రాంగం సహకారం తీసుకోవాలని సూచించారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకులతో సంప్రదించి దీపోత్సవానికి అవసరమైన సామగ్రిని సిద్ధం చేసుకోవాలన్నారు. ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీపోత్సవ కార్యక్రమ సరళిపై సుదీర్ఘంగా చర్చించారు. ఎక్కువ మంది భక్తులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిషార్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి నారాయణ

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 43వ డివిజన్ జెండావీధిలో శనివారం మృతి చెందిన సీనియర్ రాజకీయ నేత షేక్ నిషార్ కుటుంబాన్ని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా నిషార్ పార్థీవదేహాన్ని సందర్శించి. పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగుదేశంపార్టీ తరపున తమ అండ ఎల్లవేళలా ఉంటుందని ఆ కుటుంబానికి మాజీ మంత్రి నారాయణ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, 43 వ డివిజన్ అధ్యక్షుడు జాకీర్, సీనియర్ న్యాయవాది నన్నే సాహెబ్, మూసిద్దిక్, ముసవీర్, టీడీపీ శ్రేణులు ఉన్నారు.



ప్రజాప్రశ్న ఆదివారం 19 నవంబర్ 2023

# ఒకే..ఒక్క సారి అవకాశం ఇవ్వండి



## ప్రజలు విసిగిపోయారు

- వైసీపీ మాకొద్దు.టీడీపీనే కావాలంటున్నారు
- మాజీ మంత్రి పొంగూరు నారాయణ
- నెల్లూరు నగరం 45వ డివిజన్‌లో.బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరం 45డివిజన్ లో బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ జెడ్ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో.నారాయణకి.డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారాయణ డివిజన్‌లో పర్యటిస్తూ.బాబు షూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను దుకాణాలకు, ఇంటింటికి పంపిణీ చేస్తూ. వైసీపీ అరాచక పాలనను తెలియజేశారు.

-మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ

చేతులు కాలాక.ఆకులు పట్టుకున్న చందనా తయారైందని.వైసీపీ ప్రభుత్రం పరిస్థితి అని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య పరిపాలన ఈ రాష్ట్రంలో లేదని ఆరోపించారు. ఇప్పటికే ప్రజలు జగన్ ప్రభుత్వంపై విసిగి పోయారని. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే.రాష్ట్ర ప్రజలందరికి మంచి పరిపాలన అందిస్తామని నారాయణ హామీ ఇచ్చారు. గత టీడీపీ హయాంలోనే.సంక్షేమాన్ని.అభివృద్ధిని సమానంగా చూశామని.ప్రజలకి ఎనలేని సేవలు అందించామని ఆయన గుర్తు చేశారు. 2024లో అధికారంలోకి రాబోయే తెలుగుదేశం పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు.

- 45వ డివిజన్ డాక్టర్ జెడ్ శివ ప్రసాద్ మాట్లాడుతూ

.రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే.ఖచ్చితంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. అదే విధంగా.నెల్లూరులో నారాయణ భారీ మెజారిటీతో విజయం సాధించడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పుట్ట అజయ్,45వ డివిజన్ అధ్యక్షుడు తంబీ సుజన్ ,యూనిట్ ఇంచార్జ్ ఎద్దు మహేష్,మద్దెల సురేంద్ర,టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.











- ప్రస్తుత ఎమ్మెల్యే కు రెండుసార్లు అవకాశం ఇచ్చారు
- ఒక్కసారి అవకాశం ఇవ్వండి.పులివర్తి నాని
- ప్రశ్నిస్తే తట్టుకోలేక పోతున్న వైసిపి
- ప్రజలకు ఆదరణ కరువయ్యింది...
- వైసీపీ ప్రభుత్వంలో సొంత ఆస్తులకు కాపలా కాయ వలసిన పరిస్థితి ఏర్పడింది.
- మాటలతో అభివృద్ధి జరగదు ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గ స్థానికులు ప్రజల సమస్యలు తెలిసినవాడు, సుపరిచితుడు అని చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డికి ప్రజలు రెండుసార్లు అవకాశం ఇచ్చారు. అభివృద్ధి చేయాలన్నా, అభివృద్ధి చెందాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని... చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. తిరుపతి రూరల్ మండలం,మంగళం పంచాయతీలో జయశంకర్ కాలనీ, చెంచులక్ష్మి కాలనీ శనివారం " మీ ఇంటికి వద్దకు మీ పులివర్తి నాని " "బాబుతో నేను" కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి వచ్చిన నానికి నాయకులు, కార్య కర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి నానికి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. నాని సమస్యలు సేకరిస్తూ... భరోసా కల్పిస్తూ... కరపత్రాలను పంచుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ప్రతి ఇంటిలోనూ కుటుంబ సమస్యలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాను. సొంత సమస్యల కంటే అధికార పార్టీ నాయకులు సృష్టించిన సమస్యలను వివరించి భయభ్రాంతుల కు గురవుతున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను తీర్చాల్సిన నాయకులే తమ ఆస్తులను రాజేస్తున్నారని, తన కుటుంబ రాజకీయ భవిష్యత్తు కొరకు వ్యవస్థలను మభ్యపెట్టి అధికారుల అండదండలతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని పులివర్తి నాని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది అధికారు లు అత్యుత్సాహంతో వైసీపీ కార్యకర్తల వలె పనిచేస్తున్నారని, ఇప్పటికే పలువురు అధికారుల పైన ఆధారాలు సేకరించామని, కేంద్ర ఎన్నికల కమిటీకి న్యాయస్థానాలకు వాటిని పంపనున్నట్లు తెలిపారు. చదువుకున్న యువతీ యువకులు పక్క రాష్ట్రాల వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ చార్జీలు పెంచడం, పండిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతన్నలు ఆత్మస్థైర్యం కోల్పోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఏమీ కొనాలేం,తినాలేం అన్న దీనస్థితికి చేరుకున్నారన్నారు. వైసిపి పాలనలో బస్ చార్జీలు మూడు రెట్లు పెరిగాయని వివరించారు.వీటన్నిటిని ప్రశ్నించినందుకే చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారని వివరించారు. వైసిపి ఆగడాలను యువగళం పాదయాత్ర ద్వారా నారా లోకేష్ ప్రజలకు చెప్తున్నారని ఆయనను కూడా కేసులలో ఇరికించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు .వీటన్నిటికీ 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించడమే పరిష్కార మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు,యువత, మహిళలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ అప్పుల మయం

- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** అరాచక వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల మయమయిందని మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ఆధ్వర్యంలో శనివారం నాయుడుపేట మండలంలోని పెరికిలంపాడు కండ్రిగ గ్రామంలో గుంతల ఆంధ్రప్రదేశ్ దారేది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గత నాలుగున్నర ఏళ్ల పాలనలో 10 లక్షల కోట్ల అప్పు చేసి ఆ భారాన్ని ప్రజలపై మోపిందని అన్నారు. 10 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిన ప్రభుత్వం ఒక్క రోడ్డు కూడా నిర్మించలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు గుంతల మయంగా తయారయిందని అన్నారు. ఆర్థికవేత్త విజన్ గల నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. వైసీపీ నాయకుల అవినీతి అక్రమాల కారణంగానే రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దుర్భర స్థితికి చేరుకున్నాయని తెలియజేశారు. వైసిపి నాయకులు చేస్తున్న అక్రమ ఇసుక, గ్రావెల్, మట్టి తండాల వల్ల రోడ్లు ధ్వంసం అయ్యాయని అన్నారు. అక్రమ దందాలతో కోట్ల రూపాయల దండుకున్న వైసీపీ నాయకుల కారణంగా గ్రామీణ రోడ్లుఅధ్వానంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. భానున్న ఎన్నికల్లో వైసిపి గుణపాఠం చెప్పాలని తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇసుక, గ్రావెల్, మట్టి అక్రమ రవాణా చేస్తూ కోట్లు గడిస్తున్న వైసిపి నాయకులు కారణంగా ధ్వంసమైన రోడ్లలో అనేకమంది దుర్మరణం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కోరారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి తుపాకుల కన్నమ్మ, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, నాయుడుపేట, దొరవారి సత్రం,ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, విజయ్ కుమార్ నాయుడు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత, గుంటమడుగు సుగుణమ్మ, ఎస్సీ సెల్ నాయకులు గోను జకరయ్య, వెంకటయ్య,గోను బాబు, జనసేన పార్టీ నాయకులు యశ్వంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
ఆదివారం 19 నవంబర్ 2023

# వీరులారా.. విజయీభవ

## నేడే వన్డే ప్రపంచకప్ ఫైనల్

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** ఓజిలి ఏకలవ్య గురుకులంలో అస్వస్థతకు గురైన విద్యార్థిని విద్యార్థులు సీజనల్ వ్యాధుల వల్లే ఇబ్బందులు పడ్డారని, విషపూరితమైన ఆహారం తిన్నట్లు తన పరిశోధనలో తేలలేదని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిని మందా రాణి తెలిపారు. శు క్రవారం ఓజిలి మండలం వెంకటరెడ్డి పాలెం పంచాయతీ పరిధిలోని ఏకలవ్య గురుకుల పాఠశాల ను సందర్శించారు. ఈ క్రమంలో ఆమె అక్కడ ఉన్న పరిసర ప్రాంతాలు. భోజనశాల, తరగతి గదులు, తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఇంకా జ్వరాల బారిన పడిన విద్యార్థిని విద్యార్థుల ను తానే స్వయంగా జ్వరం ఉందా లేదా అని పరిశీలించారు.

వరల్డ్ కప్ సాధించి చరిత్ర సృష్టించేందుకు భారత్ అడుగు దూరంలో నిలిచింది. అవతలి వైపు ఉన్నది ఆస్ట్రేలియా! పక్కా ప్రొఫెషనల్ టీమ్! విజయం కోసం చివరి వరకు పోరాడుతుంది. ఇప్పటికే ఐదు సార్లు జగజ్జేతగా నిలిచిన చరిత్ర ఆస్ట్రేలియా సొంతం. ఫైనల్లో రెండు జట్ల మధ్య భీకర పోరు తప్పదు. చివరిసారిగా 2003లో భారత్ ఆస్ట్రేలియాతో తలపడి ఓటమి చవి చూసింది. ఏకంగా 125 పరుగుల తేడాతో కప్పు చేజార్చుకుంది. కానీ, భారత్ ఈసారి అద్భుత ఫామ్లో ఉంది. ఓటమి మఅన్నదే లేకుండా దూసుకుపోతోంది. కెప్టెన్ రోహిత్ శర్మ దూకుడుతో ఆడుతూ భారత్కు శుభారంభం ఇస్తున్నాడు అంచనాలు, ఒత్తిడి, విమర్శల గురించి మాకు తెలుసు. ఇదేం కొత్త కాదు. మొదటి మ్యాచ్ నుంచి ఉంది. డ్రెస్సింగ్ గదిలో ప్రశాంతంగా ఉండటాన్ని కొనసాగిస్తున్నాం. మైదానంలోనూ ఒత్తిడి కలిగితే ప్రశాంతంగా ఎదుర్కొంటాం....

......రోహిత్ శర్మ

వన్డే ప్రపంచకప్ చరిత్రలో భారత్కు ఇది నాలుగో ఫైనల్. 1983, 2003, 2011లోనూ ఆ జట్టు తుదిపోరులో ఆడింది. 1983, 2011లో గెలిచింది.ఆస్ట్రేలియాతో భారత్కు ఇది రెండో ప్రపంచకప్ ఫైనల్. ఎ 2003లో ఆ జట్టు చేతిలో టీమ్ ఇండియా ఓడింది.

కోట్ల ప్రజల ఆశలు మోస్తూ.. ప్రపంచకప్ లో అద్భుత ప్రదర్శనతో ఫైనల్ చేరిన టీమిండియా... తుది లక్ష్యాన్ని చేరుకునేందుకు మిగిలింది. ఇంకో 100 ఓవర్లు! ప్రపంచకప్లో మన ఆధిపత్యాన్ని చరిత్రగా చెప్పుకోవాలన్నా.. ఇప్పటివరకూ సాధించిన ఆ పది విజయాలకు విలువ ఉండాలన్నా... పదికాలాల పాటు ఈ గెలుపు గుర్తుండాలన్నా.. అసలైన ఆట ఆరంభించేందుకు మిగిలింది మరికొన్ని గంటలే!

అవకాశం కోసం ఎదురు చూసే వాళ్లు నిరీక్షణలోనే నిలిచిపోతారు. అవకాశం సృష్టించుకునేవాళ్లే విజేతలవుతారు. ఇప్పుడు విశ్వ విజేతగా నిలిచేందుకు.. ప్రపంచకప్ ను ముద్దాడేందుకు.. అసాధారణ నైపుణ్యాలతో అవకాశాన్ని దక్కించుకున్న భారత జట్టు.. దేశపు స్వప్నాన్ని సాకారం చేసేందుకు మిగిలింది మరొక్క మ్యాచ్!:

కప్పుకు, మనకు మధ్య ఆస్ట్రేలియా. మామూలు ప్రత్యర్థి కాదు. టోర్నీలో ఇన్ని యుద్ధాలు దాటి వచ్చిన రోహిత్ సేనకు ముందున్నది మహా సమరమే. మేటి ప్రత్యర్థి గట్టి సవాలే విసురుతుందనడంలో సందేహం లేదు. ఈ అంతిమ పోరులో మన బ్యాటర్లు పరుగుల వేటలో సాగితే ఆనందం.. మన బౌలర్లు వికెట్ల మోత మోగిస్తే సంతోషం.. పటిష్టమైన ఆస్ట్రేలియాను చిత్తుచేస్తే మహదానందం, 2003 ఫైనల్లో ఓటమిక్ ప్రతీకారం తీర్చుకుంటూ.. అప్పటి కన్నీళ్లకు బదులిస్తూ. కంగారూ జట్టుపై గెలిచి కప్పు పట్టాలన్నదే అందరి కోరిక.

ఆదివారం మధ్యాహ్నం నుంచి రోడ్లన్నీ ఖాళీగా మారితే... ట్రాఫిక్ పలచగా కనిపిస్తే ఆశ్చర్యం లేదు. ఎందుకంటే అందరి చూపూ ప్రపంచకప్ ఫైనలైపైనే. అటు స్టేడియంలో ప్రేక్షకులు.. ఇటు టీవీ, ఫోన్ తెరల ముందు అభిమానులు..! 12 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఈ రోజును చిరస్మరణీయంగా మార్చాలన్నదే అందరి అభిలాష.: ప్రపంచంలోనే పెద్దదైన క్రికెట్ స్టేడియంలో.. 1.30 లక్షలకు పైగా ప్రేక్షకుల కేరింతల నడుమ.. సమవుజ్జీని కొట్టి సగర్వంగా ప్రపంచకప్ ను ముద్దాడాలి. ముచ్చటగా మూడోసారి విశ్వవిజేతగా నిలిచి.. మువ్వన్నెల జెండాను ఎగరేయాలి.

ఆల్ ద బెస్ట్ టీమ్ ఇండియా....!

–దేశమంతా అక్కడే

అహ్మదాబాద్: అమ్మో.. ఆస్ట్రేలియానా! ప్రపంచకప్ ఫైనల్ అంటే చాలు ఆ జట్టుచెలరేగిపోతుంది. టీమ్ ఇండియాకు కష్టమేమో! అదేం కాదు.. ఇది ఒకప్పటి భారత జట్టు కాదు. ఇప్పుడు మన ఆటగాళ్లు అదరగొడుతున్నారు. 2003 ప్రపంచకప్ ఫైనల్ పరాజయం ఇంకా వెంటాడుతోంది. కానీ ఈ సారి గెలిచి భారత్ లెక్క సరిచేస్తుంది. ప్రత్యర్థి జట్టులో వార్నర్, హెడ్, మిచెల్ మార్ష్, స్మిత్, మ్యాక్స్వెల్ లాంటి బ్యాటర్లున్నారు. ఏం పర్లేదు మన దగ్గర షమి, బుమ్రా, సిరాజ్, కుర్దీప్, జడేజా ఉన్నారు! అక్కడ స్టార్క్, హేజిల్ వుడ్, కమిన్స్, జంపా లాంటి బౌలర్లున్నారు. అయితేనేం మన జట్టులో రోహిత్, శుభ్మన్, కోహ్లి, శ్రేయస్, కేఎల్ రాహుల్, సూర్య ఉన్నారు.. ఇలా ఎవరి నోట విన్నా ప్రపంచకప్ ఫైనల్ చర్చలే. ఏ నలుగురు ఒక్క చోట చేరినా భారత విజయం గురించి ముచ్చట్లే. ఇప్పుడు దేశమంతా ఒకటే పేరు తపిస్తోంది.. అదే ప్రపంచకప్ ఒకటే కోరుకుంటోంది.. అదే టీమిండియా విజయం. ఒకే కలతో ఉంది.. అదే మూడోసారి దేశానికి టైటిల్ దక్కడం. ఇప్పుడు అందరి కళ్లు అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియం పైనే ఉన్నాయనడంలో అతిశయోక్తి లేదు. దేశం క్రికెట్ జ్వరంతో ఊగిపోతోంది.

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ఆదివారం సెలవు దినం. ఇంకేముంది.. అటు 1.30 లక్షల సామర్థ్యం ఉన్న స్టేడియంలో ప్రేక్షకులు. ఇటు కుటుంబాలతో కలిసి ఇళ్లలో, స్నేహితులతో కలిసి ఒకచోట చేరి వేడుకలా ఈ మ్యాప్ను చూసేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో సినిమా తెరలపై: హోటళ్లు, బార్లు, రెస్టారెంట్లు, పబ్ లు, రెసార్టులు, బీచ్ లు, పార్కులు ఇలా ఎక్కడ చూసినా ఈ మ్యాచ్ కనిపించనుంది. పీవీఆర్ ఐనాక్స్, మిరాజ్ సినిమాస్ ఈ మ్యాచ్ను థియేటర్లలో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నాయి. మరోవైపు బీర్లు, పార్కులు, తదితర చోట్ల భారీ తెరలు ఏర్పాటు: చేయనున్నారు. ఇక హోటళ్లు, బార్లు, రెస్టారెంట్లు.. పబ్ లలో ఈ మ్యాచ్ నేపథ్యంలో ప్రత్యేకంగా మెనూ రూపొందిస్తున్నారు. క్రికెట్ ప్రేమికుల కోసం ఆహార పదార్థాలు, మద్యం పై రాయితీ ఇవ్వనున్నారు. మరికొన్ని చోట్ల ఉచితంగానూ అందించనున్నారు. అహ్మదాబాద్ లోని హోటల్ గదుల ధరలు, అక్కడికి వెళ్లే విమానాల టికెట్ల రేట్లు చుక్కలను తాకడమే ఈ మ్యాచ్కు ఉన్న డిమాండ్ను చాటుతోంది. ఈ నేపథ్యంలో మ్యాచ్ కోసం ముంబయి నుంచి అహ్మదాబాద్కు ప్రత్యేక రైలు నడుపుతున్నారు. ఈ పైసల్ను చిలకాలు గుర్తుండేలా.. పండుగలా జరిపేందుకు బీసీసీఐ, ఐసీసీ అన్ని ఏర్పాట్లు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ ఈ మ్యార్కు ముఖ్య నేతలు ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ ఈ మ్యార్కు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, అస్సాం, మేఘాలయ ముఖ్యమంత్రులు తదితరులు రానున్నారు. ఈ మ్యాచ్ భద్రత కోసం. 6 వేల మంది పోలీసు సిబ్బందిని కేటాయించారు. భారత వాయు సేనకు చెందిన సూర్యకిరణ్ ఏరోబాటిక్స్ బృందం మ్యాచ్ ఆరంభానికి విన్యాసాలు చేపట్టనుంది. తొలి ఇన్నింగ్స్ ముగిశాక విరామ సమయంలో గత ప్రపంచకప్ విజేత జట్ల కెప్టెన్లను బీసీసీఐ సత్కరించనుంది. ఈ సందర్భంగా ఈ కెప్టెన్ల పరేడ్ ఉంటుంది. తొలి. ఇన్నింగ్స్ క్రింక్స్ ఇన్నింగ్స్ ముగిశాక ఆదిత్యం ప్రీతమ్, జోనితా, నకాష్ అజీజ్, అమిత్ మిశ్రా, తుషార్ జోషి తదితర కళాకారుల సంగీత, నృత్య ప్రదర్శనలుంటాయి. రెండో ఇన్నింగ్స్ డ్రింక్స్ విరామంలో లేజర్, లైట్ షో ఉంటుంది..

–ప్రియమైన శత్రువు....

మిగతా జట్లతో పోలిస్తే ఆస్ట్రేలియాతోనే వార తకు సవాల్ అనడంలో సందేహం లేదు.. అందుకు ప్రధాన కారణం.. ఆటగాళ్ళు ఎవరున్నా సరే ప్రపంచకప్ లాంటి పెద్ద టోర్నీల్లో ముఖ్యంగా నాటౌట్ మ్యాచ్లో అత్యుత్తమ ప్రద ర్శన చేసే సామర్థ్యం ఆ జట్టుకు ఎప్పుడూ ఉంటుంది. ప్రపంచంలో ఎక్కడైనా, ఎలాంటి పరి స్థితుల్లో అయినా రాణించే నైపుణ్యం కంగారూ ఆటగాళ్ల సొంతం. మ్యాక్స్వెల్, వార్నర్, కమిన్స్ ఇలా చాలామంది కంగారూ ఆటగాళ్లు భారత ప్రియమైన ప్రత్యర్థులే..ఆపార అనుభవం ఉండటం వల్ల భారత్లో పరి స్థితులపై మన ఆటగాళ్ల బలాబలాలపై పూర్తి అవగాహన ఉంటుంది. ఎంతటి ప్రతికూల పరిస్థి తులు ఎదురైనా.. ఆశ కోల్పోకుండా తుదికంటా పోరాడటం ఆస్ట్రేలియా ఆటగాళ్ల శైలి. అందుకు ఆఫ్ఘనిస్థాన్ మ్యాక్స్వెల్ పోరాటమే రుజువు కాబట్టి ఏ దశలోనూ ఉదాసీనతకు తావివ్వకుండా ఆరంభం నుంచి చివరి వరకు ఒకే తీవ్రతతో ఆడి తేనే కంగారూలను ఓడించగలదు రోహిత్ సేన్..

–ఫోర్త్ అంపైర్

భారత్లో క్రికెట్ ఓ మతం అయితే.. ప్రపంచకప్ ఓ పండగ. ఇక ప్రపంచకప్ లో విజేతగా నిలిస్తే మతాలు కలిపి జరుపుకొనే అతిపెద్ద పండగే. అలాంటి పండగలు రెండుసార్లు జరుపుకున్నాం. 1983 కపిలెడెవిల్స్.. 2011 ధోనీసేన కోట్లాది భారతీ యుల కలను సాకారం చేశాయి. 1983 విజయం భారత క్రికెట్ దశ, దిశను మార్చగా.. 2011 గెలుపు దేశంలో ఆటను మరో స్థాయికి తీసు కెళ్లింది. అనామక జట్టుతో కపిల్ కప్పును అందించగా.. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన ధోని దిగ్గజ ఆటగాళ్లను సమన్వయం చేసు కుంటూ ట్రోఫీ సాధించి పెట్టాడు. ఈసారి రోహిత్ పక్కా ప్రణాళికతో జట్టుకు మార్గనిర్దేశం చేస్తూ ఆఖరి అంకానికి తీసుకొచ్చాడు. ఈ మెట్టూ ఎక్కేస్తే కొత్త చరిత్రే..

–మహేంద్రసింగ్ ధోని అద్భుతం..

భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్ ఉమ్మడిగా ఆతిథ్యమిచ్చిన 2011. ప్రపంచకప్ టీమిండియాకు ప్రత్యేకమే. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ సాధారణ మధ్య తరగతి యువకుడు.. భారత జట్టుకు ప్రపంచకప్ ను అందించిన తీరు అద్భుతం. 2007 టీ20 ప్రపంచకప్లో భారతన్ను విజేతగా నిలిపిన మహేంద్రసింగ్ ధోని నాయకత్వ లక్షణాల్ని 2011 వరల్డ్ కప్ ప్రపంచానికి ఎలుగెత్తి చాటింది. సచిన్ సహా అనేకమంది సీనియర్లతో నిండిన జట్టును అతను నడిపించిన తీరు అమోఘం. రైనా కూడా జట్టులో ఉండటంతో బ్యాటింగ్ ఆర్డర్లో తాను ఏడో స్థానానికి వెళ్లిపోయాడు. ఆ సమయంలో మంచి ఫామ్ లో ఉన్న ధోని.. శతకాలు, రికార్డులు, వ్యక్తిగత మైలురాళ్ల గురించి ఆలోచించలేదు. అన్నింటికి మించి ఒత్తిడినంతా తనపై వేసు కుని ఆటగాళ్లను స్వేచ్ఛగా ఆడేలా చేశాడు. ఎవరి నుంచి ఎలాంటి ప్రదర్శన రాబట్టాలో కచ్చితమైన ప్రణాళికతో ప్రత్యర్థుల్ని బోల్తా కొట్టించాడు. శ్రీలంకతో జరిగిన ఫైనల్ ధోని మేధస్సు, నాయకత్వ పటిమకు నిదర్శనం. సెహ్వాగ్, సచిన్, కోహ్లి పెవిలియన్ చేరగా.. ఆ సమయంలో ఫామ్లో ఉన్న యువరాజ్ కూడా ఔటైతే భారత్ కథ ముగిసేదే! తీవ్రమైన ఒత్తిడి.. కోట్లాది మంది భారతీయుల ఆశల్ని భుజాన మోసిన ధోని.. యువీ. స్థానంలో అయిదో నంబరులో బ్యాటింగ్కు వచ్చి శ్రీలంక బౌలర్లకు సింహస్వప్నంలా నిలిచాడు. గంభీర్ అండతో జట్టును గెలిపించాడు. సహజ సిద్ధమైన ప్రతిభ, ధైర్యం, తెగువ, నాయకత్వ లక్షణాలతో ధోని అనితర సాధ్యమైన ఘనతను అందుకున్నాడు.

–ముంబయి టు న్యూయార్క్ వయా లండన్

భారత క్రికెట్ను మలుపుతిప్పిన 1983 ప్రపంచకప్ విజయం జట్టులోని ఆటగాళ్లతో సహా ఎవరూ ఊహించ నిదే. ప్రపంచకప్ కోసమని భారత ఆటగాళ్లు లండన్కు వెళ్లారు. కానీ వాళ్ల అసలు ప్రణాళిక వేరే! ముంబయి నుంచి న్యూయార్క్ (అమెరికా)కు విహార యాత్రకు వెళ్లాలని ఆటగాళ్లంతా ప్రణాళిక వేసుకున్నారు. ఎలాగూ ప్రపంచకప్ కూడా ఉంది కాబట్టి మధ్యలో లండన్ లో 'హాల్ట్' లాంటిది పెట్టుకున్నారు. కానీ తీరా ఇంగ్లాండ్కు వెళ్లాక అంతా తలకిందులైంది. కెప్టెన్ కపిల్దేవ్ పట్టుదల, ఆత్మవిశ్వాసం, ధైర్యంతో అద్భుతమే జరిగింది. ఆ రోజుల్లో భారత జట్టుకు సాంకేతిక సహాయం లేదు.. జట్టు మేనేజర్ మాన్సింగ్ కోచ్ కూడా. అప్పటివరకు 1975, 1979లలో రెండు ప్రపంచకప్లు ఆడిన భారత్.. ఒకే ఒక్క మ్యాచ్లో నెగ్గింది. అది కూడా ఈస్ట్ ఆఫ్రికా మీద. అలాంటి రికార్డున్న భారత్పై ఏ అంచనాలు లేవు. తొలి మ్యాచ్లో విండీస్పై గెలుస్తామని కపిల్ అంటే.. సహచరులందరూ నవ్వారట. అయితే జట్టులో కపిల్ నింపిన ప్రేరణ భారత క్రికెట్లో సరికొత్త చరిత్రకు నాంది పలికింది. తాను ఆడుతూ... అందరినీ ఆడిస్తూ ముందుండి నడిపించాడు. క్రికెట్ ప్రపంచమే ఆశ్చర్యపోయేలా తొలి మ్యాచ్ లో విండీస్ పై భారత్ ఘనవిజయం సాధించింది. ఆ తర్వాత జింబా బ్వేపై కపిలేవ్ 175 పరుగుల అద్వితీయ ఇన్నింగ్స్ మరో మైలురాయి. రెట్టించిన స్ఫూర్తితో భారత్.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్లను చిత్తుచేసి ఫైనల్ చేరుకుంది. చివరికి ఫైనల్లోనూ విండీస్ ను మట్టికరిపించిన భారత్ చరిత్రాత్మక విజయం సాధించింది..విద్యార్థులకు గురుకులంలో అందుతున్న సేవలను వారిని అడిగా తెలుసుకున్నారు. ఓజిలి మండలం వెంకటరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న ఏకలవ్య మోడల్ గురు కులవిద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు వైరల్ ఫీవర్ తో గురువారం అనారోగ్యానికి గురి కావడంతో ప్రిన్సిపాల్ రజిని కుమారి శుక్రవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఓజిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులచే 16 మంది విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సను అందించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటూఎప్పటి కప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం తెలియ జేస్తున్నామని తెలిపారు. అనంతరం గిరిజన గురు కుల విద్యాలయ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాణి మందార, ఓజిలి మండల విద్యాశాఖ అధికారులు, మహిమ ఎమ్మార్వో శివరామ సుబ్బయ్య, ఎంపీడీవో రజనీ కాంత్ లూరు చంద్రశేఖర్, శైలజ, ఎస్సీ ఎస్టీ అట్రాసి టీ కమి టీ మెంబర్,యన్.వి రమణయ్య, మెడికల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వికాస్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు.

